# అహల్యా శాపవిమోచనం

## మద్దాలి నిర్మల

"అమ్మాయ్! అహల్యా! నిన్ను చూసుకోవటానికి పెళ్ళివారు వస్తున్నారు ఈరోజు ఎక్కడికీ వెళ్ళకు ఇంట్లోనే వుండు' హెచ్చరించాడు సుబ్బారావు కూతుర్ని ఉద్దేశించి పక్కింట్లో చింతగింజలాటకి పరుగెత్తుకుంటూ వెళ్ళబోతున్న అహల్య చటుక్కున ఆగిపోయి తండ్రికేసి చూసి తల నిలువుగా ఆడించి కొంగు మెలిపెట్టుకుంటూ ఇంట్లోకి నడిచింది ఆంధ్రదేశములో ఓ పల్లెటూరి సగటు మధ్యతరగతి ఆడపిల్ల అహల్య ఒక్కగానొక్క కూతురైనా గారాబమంటే ఏమిటో తెలియదామెకు వ్యక్తురాలైన పిల్లకి చదువేమిటని వాళ్ళ నాయనమ్మ అనగానే అహల్యని స్కూల్ మానిపించేశాడు సుబ్బారావు ఆ ఊళ్ళో మగపిల్లలకి, ఆడపిల్లలకి ఒకటే స్కూల్ కాబట్టి ఆమె చదువు అంతటితో ఆగిపోయింది ఇంట్లో ఎదిగిన పిల్లవుంటే పెళ్ళెప్పుడు చేస్తావనే అమ్మలక్కల ఆరాలతో రామలక్ష్మి భర్తను పోరటం మొదలు పెట్టింది సంబంధాలు చూడమని ఆ ప్రయత్నంలోని భాగమే ఆరోజు ఏర్పాటైన పెళ్ళిచూపులు

గదిలో కూర్చుని చదివిన పుస్తకమే తిరగేస్తూ పోతూంది అహల్య ఇంతలో బిల బిలమంటూ సరోజ, సీత, సుగుణ వచ్చేశారు 'ఇంకా అలా కూర్చున్నావేమిటీ! నువ్వు వస్తావని చూసి చూసి, విసుగు పుట్టి మేమే వచ్చేం ఏం చేస్తున్నావింతసేపూ?

ఉహు! ఈ రోజు నేను ఎక్కడికీ రాను

అదేం? ఏమయింది నీకు'

నాకేం కాలేదు కాని మానాన్నే వద్దన్నారు ఎంతదాచినా ఆమె బుగ్గల్లో సిగ్గుతెరలు కనిపించనే కనిపించాయి వాళ్ళకి

ఏమిటి సంగతి? నిలదీశారు సరోజ, సీత

నన్ను చూడటానికి పెళ్ళివారు వస్తున్నారట'

"అందుకని ఇప్పటినుండే జైల్లో కూర్చున్నావా? తొందరగా వచ్చేద్దువుగాని పద

అమ్మో! మానాన్న చంపేస్తారు నేను రాను బాబూ! వాళ్ళు వచ్చి వెళ్ళిన తరువాత నేనే వస్తాను మీరు వెళ్ళి ఆడుకోండి'

సరే అయితే, మేము వస్తాం' వాళ్ళు వెళ్ళిపోయారు

పెళ్ళిచూపుల్లో పెద్దవాళ్ళు చెప్పినట్లే బుద్ధిగా తలవంచుకు కూర్చుంది వాళ్ళు ఇంటికి వెళ్ళటం పిల్లనచ్చిందని వుత్తరం వ్రాయటం ముహూర్తాలు పెట్టుకోవటం అన్నీ నిమిషాల మీద జరిగిపోయాయి దీనికంతటికి అహల్య తల్లి రామలక్ష్మి ప్రోద్బలమే కారణం ఒక్కగానొక్క కూతురికి చిన్నపుడే పెళ్ళి చేసి, తమకు ఓపిక వుండగానే అచ్చటముచ్చట చూసుకోవాలని ఆమె తాపత్రయం పెళ్ళికొడుకు వాళ్ళకి పల్లెలో ఇల్లు, పొలం వున్నాయి అవికాక పట్నంలో ఓ మోస్తరు ఇల్లు వున్నది అబ్బాయిది గవర్నమెంటు ఉద్యోగం ఓ వెయ్యి అటు ఇటు ఐనా యీ సంబంధమే ఖాయం చెయ్యమని భర్తని ఎలాగో ఒప్పించింది ఇంకేం అహల్యంతటి అదృష్టవంతురాలు లేదన్నారు అమ్మలక్కలు ఇదంతా తన ప్రయోజకత్వమే నని మురిసిపోయి, పదివేల కట్నంతో, లాంచనాలతో పెళ్ళిచేసి చేతులు దులుపుకున్నాడు సుబ్బారావు

కాపురానికి వచ్చిన తరువాత ఆ యింటి వాతావరణం కొత్తగా అన్పించలేదు అహల్యకి అక్కడ, అమ్మ, నాన్న ఇక్కడ అత్త, మామ కాకపోతే భర్త ఆదరణ, ప్రేమ అదనంగా దొరికాయామెకు సహజంగా మెత్తని వాడు ఆమె భర్త గోపాలం ఇంట్లో ఏ విషయమూ పెద్దగా పట్టించుకొనేవాడు కాదు పొద్దున్నే లేవటం, పైపనులు చేయటం, అత్తగారికి వంటలో సాయం చేయటం అంతవరకేగాని మిగతా విషయాలు అహల్యకూడ పట్టించుకోలేదు కొంతకాలం ఆ ఇంట్లో పెత్తనమంతా మామగారిదే

రోజులు మామూలుగా దొర్లిపోతున్నాయి ఆ రోజు మధ్యాహ్నం భోజనాలయ్యాక విశ్రాంతిగా నడుం వాల్చింది అహల్య 'టెలిగ్రామ్ అన్నకేక విని బయటకి వచ్చింది భర్త ఆఫీసుకి, మామగారు బయటికి వెళ్ళారు ఒణికే చేతులతో టెలిగ్రాం తీసుకొని చదివింది అంతే తల్లి చనిపోయిందన్న వార్త అశనిపాతం లాగ తగిలిందామెకు గట్టిగా అమ్మా అని ఏడుస్తూ అక్కడే కూలబడింది కోడలి కేక విని వంటింట్లోనుండి పరుగెత్తుకుని వచ్చింది రమణమ్మ విషయం అర్ధమైన తరువాత ఆమె కోడలి ప్రక్కనే కూర్చుని ఓ దార్చటం మొదలుపెట్టింది ఇంతలో సీతారామయ్య ఇంటికి చేరటం, కొడుక్కు కబురుచేసి వాళ్ళిద్దరిని బండెక్కించటం వెంట వెంటనే జరిగిపోయాయి ఇంట్లో నిండుగా తిరిగే తల్లిలేని లోటు అహల్యకి భరింపరానిదయ్యింది ఎంతటి గాయాన్నైనా కాలమే మాన్పుతుంది సంవత్సరం గిర్రున తిరిగింది

'అహల్యా! ఇది విన్నావా? మీ నాన్న మళ్ళీ పెళ్ళి చేసుకున్నారట" ఆఫీసునుండి వస్తూనే గోపాలం భార్యకి చెప్పాడు 'నిజమా? ఆశ్చర్యపోయింది అహల్య

అవునట బజారులో మీ ఊరి కరణంగారు కనిపించి పలకరించారు ఆయనే చెప్పారీ సంగతి '

మరి మన కెందుకు వ్రాయలేదు?

'పిచ్చి అహల్యా! కాపురం చేసుకొనే కూతురుండగా, మళ్ళీ పెళ్ళి చేసుకున్నానని వ్రాయటానికి మొహమాట పడివుంటారు మీ నాన్న అందుకే వ్రాసి వుండరు పోనీ! నువ్వెళ్ళి చూసి వస్తావా? అడిగాడు గోపాలం అహల్య మనసుకు బాధకలిగింది తనకు కనీసం వుత్తరం వ్రాయలేదని ఆయనకంత అక్కర లేనపుడు తనమాత్రం ఎందుకు వెళ్ళాలి వద్దులెండి ఆయన వ్రాయలేదు కదా మనం వెడితే బాధపడతారేమో వ్రాసినపుడే వెడదాము' అని వూరుకున్నది

కాలగర్భంలో పదేళ్ళు గడిచాయి ఈలోపు ముగ్గురు పిల్లల తల్లి అయింది అహల్య జీవితం అంటే ఏమిటో ఆమెకు ఇప్పడిప్పుడే అర్ధమవుతూ వున్నది అత్తగారింటి అసలు స్వరూపం అర్ధం చేసుకోవటానికి ఆమెకు అంతకాలం పట్టింది ఆ యింటి ఆస్తులన్నీ అప్పుల్లో మునిగిపోయాయని అర్ధం అయింది సంపాదన లేకపోయినా మామగారి దర్జాలకు లోటు లేదు గొప్పలకు పోయి ఆస్తి అంతా తగలబెట్టేశాడు ఊళ్ళో పొలం, ఇల్లు ఆ వూరి షావుకారికి ధారాదత్తం అయిపోయాయి పట్నంలో ఇల్లొకటే మిగిలింది దానిమీద కూడ అప్పులు చేస్తున్నాడని తెలిసి, ఒకరోజు భర్త దగ్గర ఈప్రస్తావన తెచ్చింది

'ఏమండీ! మామయ్యగారి ధోరణి ఏమీ బాగుండలేదు ఇలా ఎంతకాలం అప్పులు చేస్తారు'

'పోనీలే అహల్యా! ఆయన ఎంతకాలము వుంటాడు అయినా అదేమి మనం సంపాదించింది కాదుకదా! ఆస్తి అసలు లేకపోతే ఏమిచేసేవాళ్ళం? ఆయనది అలవాటైన చెయ్యి ఈ రోజు నేను కొత్తగా వారిస్తే ఆయన బాధపడతాడు

కాదండి ఇది ఇంతటితో ఆగుతుందని ఏమిటి? ఆ యిల్లు కాస్తా అయిపోతే అప్పుడేం చేస్తారు? "ఇన్నాళ్ళబట్టి అలవాటైన వాళ్ళు ఈ రోజు మనం

చెప్పగానే మారలేరు కానీ, అన్నిటికి ఆ భగవంతుడే వున్నాడు' అని వేదాంతం వలకపోశాడు గోపాలం

అహల్య ఆశ్చర్యపోయింది కనీసం అత్తగారైనా మాట వరసకి కూడ అయనని మందలించదేమని అవునులే అత్తగారికి ఒక్కనాడైనా అయన నోరెత్తనిస్తే గదా? ఆయన చెప్పిందే ఇంట్లో అంతా వినాలి అవిడకూడ దానికీ అలా అలవాటు పడిపోయి తన ఆలోచనలను వంటింటికి పరిమితం చేసుకొంది ఆవిడతో అన్నా ప్రయోజనంలేదని వూరుకుంది

మరో ఏడు కేలండర్లు మారాయి ఈ మధ్యకాలంలో అహల్య రెండు మూడుసార్లు పుట్టింటికి వెళ్లానన్పించుకున్నది కాని మరోసారి తాను వెళ్ళే లోపున తండ్రి రావలసి వస్తుందని ఆమె వూహించలేదు అమేకాదు ఎవరూ వూహించలేదు ఆరోజు భోజనంచేసి మామూలుగా ఆఫీసు కెళ్లిన గోపాలం మరి తిరిగి రాలేదు అతని శరీరం మాత్రమే ఇంటికి వచ్చింది గుండెనొప్పి వచ్చి అలాగే కుర్చీలో ఒరిగిపోయాడని, డాక్టరు దగ్గరికి తీసుకువెళ్లితే అంతా అయిపోయిందని చెప్పాడని ఆఫీసు వాళ్ళు చెప్పారు మొదలు నరికిన మానులా పడిపోయింది అహల్య తప్పనిసరిగా వచ్చాడు తండ్రి కర్మకాండలు పూర్తి అయిన తరువాత అహల్యను తీసుకుని బయలుదేరాడు

పుట్టింటికి వచ్చి వారం రోజులైంది భర్త జ్ఞాపకాలు అహర్నిశం నీడలా వెంటాడుతూ వుంటే నిర్లిప్తంగా కాలం గడుపుతూంది ఆ కొద్ది రోజులకీ తన వునికి సవతి తల్లికి కష్టం కలిగిస్తోందని గ్రహించిందామె ఎలుకమీద, పిల్లిమీద, పెట్టి సాధించటం వింటూనే వుంది తనంతట తాను తిరిగి అత్తగారింటికి వెడతానని అనలేక వూరుకొంది నెలరోజులు అతికష్టంమీద గడిచాయి అనుకోకుండా మామగారి దగ్గరనుండి వుత్తరం వచ్చింది కొడుకుపోయినా, కోడలు తమ యింటి మనిషే కాబట్టి పిల్లలను, కోడలిని పంపమని సారాంశము వెంటనే మరోమాట ఆలోచించకుండా పిల్లలతో బయలుదేరింది అహల్య


ఇంటిదగ్గర బండి ఆగగానే ఆప్యాయంగా ఎదురువచ్చాడు మామగారు ఆశ్చర్యపోవటం అహల్య వంతైంది ఇన్నాళ్ళు ఆయన ముఖంలో కాఠిన్యం తప్ప దయ, జాలి, ప్రేమ అనేవి ఎన్నడూ చూసిందికాదు తను అలాటిది ఈ అప్యాయతని జీర్ణించుకోవటం కొంచెం కష్టంగానే వుంది ఆ మర్నాడుగాని ఆ ప్రేమ వెనుక కథ అర్థం కాలేదామెకు చనిపోయిన గోపాలం తాలుకు ప్రావిడెంటు ఫండు, గ్రాట్యుటి వగైరాలు అహల్య పేరున వచ్చాయి. ఆమెకు తప్ప అవి ఎవరికీ ఇవ్వని కారణంగా తప్పనిసరిగా కోడలిని వెంటపెట్టుకొని ఆఫీసుకు వెళ్లాడు సీతారామయ్య ఆఫీసరుగారు చాల మంచివారు

"చూడండి! మీరిలా ఆఫీసుకి రావలసి రావటం నాకు చాల బాధగా వున్నది గోపాలంగారు ఎంతో మంచివాడు ఆయన అర్థాంతరంగా పోవటంవలన మీకు చాల అన్యాయం జరిగింది కొంతలో కొంత మీకు సాయం చేయాలని మా వుద్దేశం ఈ డబ్బు పిల్లల చదువుకు, పెళ్లిళ్ళకి పనికి వస్తుంది ఫిక్సెడ్ డిపాజిట్టులో వేస్తే మీకిష్టమైతే ఆ ఏర్పాట్లు మేము చేస్తాము మీరు ఈ కాగితాల మీద సంతకం పెట్టండి చాలు మిగతా విషయాలు మేము చూసుకుంటాము

అహల్య తన చెవుల్ని తనే నమ్మలేకపోయింది లోకంలో ఇంకా మంచి మిగిలే వుందనటానికి ఇలాటి వాళ్ళుంటారు అనుకుంటూ తన అంగీకారం తెలియచేస్తూ అవసరమైన కాగితాలపై సంతకాలు చేసింది అక్కడే కోడల్ని అడిగితే బాగుండదని ఇంటికి వచ్చాక డబ్బు సంగతి అడిగాడు సీతారామయ్య ఆ డబ్బు వస్తే తన దర్జాలకు మళ్ళీ కొంతకాలం ఢోకా వుండదని అనుకున్నాడు వున్న సంగతి చెప్పేసరికి ఎక్కడలేనికోపం వచ్చింది ఇలా జరుగుతుందని అతడెంతమాత్రం వూహించలేదు గుడ్డిలో మెల్ల అన్నట్టుగా గోపాలం పెద్దకొడుక్కి ఆ డిపార్ట్మెంట్‌లోనే ఉద్యోగం యిచ్చారు అహల్యకి పెన్షన్ వస్తుంది ఎలాగో సర్దుకుపోవచ్చని ఆశపడిందామె కొడుక్కి వేరే వూర్లో ఉద్యోగం రావటంతో ఆమెకు కొంచెం హాయి అన్పించింది పిల్లలతో విజయవాడ చేరింది చిన్నపిల్లలిద్దరినీ స్కూల్లో చేర్పించింది చిన్న వయస్సులోనే పెద్ద కొడుకుకి బాధ్యతలు వెంటపడ్డాయని బాధపడినప్పటికీ భగవంతుడు ఒక విధంగా తనని జాగ్రత్తగానే కాపాడుతున్నాడని సంతోషించింది సీతా రామయ్య మధ్య మధ్య కోడలిని పిల్లలని చూసి వెడుతూనే వున్నాడు

ఒరే పిల్లలూ! మీ నాయనమ్మ మిమ్మల్ని చూడాలి అంటూంది శని ఆదివారాల్లో రండి అని చెప్పి వెళ్లాడు ఆవిడనే తీసుకుని రావచ్చుకదా అని అడుగుదామనుకుంది కాని అలవాటు లేని నోరు పెగిలి రాలేదు పదిసార్లు ఆయన వచ్చి వెళ్ళిన తరువాత బాగుండదని పిల్లలను తీసుకు వెళ్ళి అత్తగారిని చూసి వచ్చింది పుట్టింటి సంబంధాలు పూర్తిగా తెగిపోయాయి వదిలించేచాలని చేతులు దులుపుకున్నాడు తండ్రి

ఒరోజు వున్నట్టుండి వూడి పడ్డాడు సీతారామయ్య మామగారిని చూసి ఆశ్చర్యపోయినా బయటపడలేదు ఎప్పటిలాగా రెండురోజుల్లో బయలుదేరలేదు అయన సంగతి అర్థం కాలేదు అహల్యకి ఆరోజు సాయంత్రం పెద్ద మనవడితో



కలసి ఇంటికి వచ్చాడు ఆయన ఇద్దరూ కలసి రావటం ఆమెకి ఆశ్చర్యం కలిగించింది

చెప్పరా మీ అమ్మకి అన్నాడు మనవడితో

నువ్వే చెప్పు తాతయ్యా! నేల చూపులు చూస్తూ అన్నాడు మనవడు

చివరికి తనే మొదలు పెట్టాడు సీతారామయ్య

ఏం లేదమ్మాయ్! ఉద్యోగస్తుడైన పిల్లాడున్నాడంటే ఆడ పిల్లల తండ్రులు వూరుకుంటారా? అదే మన రాజుగాడికి పిల్లనిస్తామంటూ ఒకటే తిరిగి పోతున్నారు నేను ఇప్పుడే ఏం తొందరని బెట్టు చేస్తూనే వున్నాను ప్రకాశరావు లేడూ! వాళ్ళమ్మాయిని చూసి పొమ్మని ఒకటే గొడవ నిన్ననే వెళ్ళి పిల్లని చూసి వచ్చాం వాడికి నచ్చింది కట్నం లాంఛనాలవీ బాగానే ముట్టచెప్తారు ఇక మనం సరే అనటమే తరువాయి?

అదేమిటి మామయ్యగారూ? వాడికి అప్పుడే పెళ్ళేమిటి నిండా ఇరవై ఏళ్ళు లేవు ఈ రోజుల్లో ఆడపిల్లలకే తొందర పడటం లేదు మగపిల్లవాడు వాడికేమిటి తొందర? గొంతు పెకలించుకుని మెల్లిగా అన్నది

అవునమ్మా! మగపిల్లవాడి తల్లివి నీకుండదమ్మా తొందర ఆడపిల్లవాళ్ళు తొందరపడతారు సహజమే మరి!

'మీరెన్నైనా చెప్పండి మామయ్యగారూ వాడికిప్పుడే పెళ్ళిచెయ్యటం నా కిష్టంలేదు అసలు అలాటి ఆలోచనే రాలేదు నాకు మీకెలా వచ్చిందో కొంచెం గట్టిగానే మాట్లాడేననుకొంది

ఏమోనమ్మా! వాడిష్టం నాదేముంది నీదేముంది ఆలోచించు నేను మాత్రం 'ఎన్నాళ్ళుంటాను వాడికి పెళ్ళిచేస్తే వియ్యాలవారు కూడ నీకు కాస్త అండగా వుంటారు" నిష్ఠురంతో పాటు హెచ్చరిక గూడ చేశారు కాని ఆ మర్నాడు కూడ ఆయన ప్రయాణం కాలేదు ఇదేదో తేలనిదే ఆయన వెళ్ళడని అర్థమైంది అహల్యకి ఆయనని బయటికి వెళ్ళనిచ్చి కొడుకుని నిలదీసింది

ఏరా! రాజూ! తాతయ్య పెద్దవాడు ఆయన

## అహల్యా శాప విమోచనం

ఆలోచించకపోతే నీ బుర్ర ఏమైంది ఇప్పటినుండీ బాధ్యతలలో ఇరుక్కోవాలని ఎలా అనుకున్నావు నీకైనా వుండొద్దూ తాతయ్యకి ఆమాత్రం చెప్పలేవూ!"

నేనేం చెయ్యనమ్మా ముందుగా చెప్పకుండా తీసుకువెళ్ళాడు అన్నీ మాట్లాడిన తరువాత నేనేం చెయ్యను"

ముసలాయన బాగా నూరిపోశాడని అర్థమైందామెకు సరే ఇలా లాభం లేదనుకొని ఆఖరి ప్రయత్నంగా పెళ్ళివాళ్ళ అడ్రసు తీసుకుని వాళ్ళింటికి వెళ్ళింది ఆ పెళ్ళికూతురి తండ్రి చెప్పిన విషయాలు విన్న తరువాత మామగారు అంతా నిర్ణయించిన తరువాతనే తనకి చెప్పాడని అర్థమయింది

చూడండమ్మా! మీ మామగారు మీకన్నీ తెలుసని చెప్పారు మీరు ఎక్కడికీ బయటకి వెళ్ళేస్థితిలో లేరు కాబట్టి, తను, మనమడు మాత్రమే పిల్లని చూడటానికి వస్తామని చెప్పారు మీకు తెలియదా! ఇప్పటికే ఆయన మా దగ్గర ఐదువేలు తీసుకున్నారు మేం పిల్లకి సంబంధం కుదిరిపోయిందనుకుంటున్నాము మీరు ఇప్పుడు కాదంటే మా పిల్లనెవరు చేసుకుంటారు కుదిరిన పెళ్ళి ఆగిపోయిందంటే ఎంత అప్రతిష్ఠ మీకూ ఆడపిల్ల వున్నది కాస్త ఆలోచించండి ముందరి కాళ్ళకి బంధాలు వేశాడు ఆయన మరో మాటకి అవకాశం లేకపోయింది వ్యవహారం చెయ్యిదాటి పోయిందని, తను చెయ్యగలిగిందేమీ లేదనీ అర్థమయిపోయింది నలుగురితో పాటు అక్షింతలు వెయ్యక తప్పలేదామెకి

పెళ్ళిలో అధ్వర్యమంతా సీతారామయ్యదే అని వేరే చెప్పనక్కరలేదు అసలు వాళ్ళదగ్గరనుండి ఎంత వసూలు చేశాడో ఎంత ఖర్చుపెట్టాడో ఎవరికీ తెలియదు తను డబ్బు అందనీయలేదని తనపైన కక్ష యీ విధంగా తీర్చుకున్నారని అహల్యకి తెలిసిపోయింది మనవడి పెళ్ళిని కూడ వ్యాపారంగా మార్చుకున్న ఆయన మీద విపరీతమైన అసహ్యం కలిగింది కోడలు కాపురానికి వచ్చింది చిన్నపిల్ల ఎన్నో సరదాలతో వచ్చిందని ఆ పిల్లని ఆప్యాయంగానే ఆదరించింది ఆ అమ్మాయి కూడ వీళ్ళతో కలసిపోయింది నాలుగు నెలలు గడిచాయి కొడుకు జీతం తెచ్చి కోడలి చేతిలో పెట్టినపుడు కూడ బాధపడలేదు బాధ్యతలు వాళ్ళే చూసుకుంటారులే అని

అమ్మా! పెన్షన్ తీసుకు రాలేదా యీనెల" అడిగాడు రాజు

తెచ్చానురా! నాదగ్గరే వున్నది ఇప్పుడు దేనికీ అవసరం వచ్చినపుడు వాడదామని వుంచాను అడిగింది ఆశ్చర్యంగా

అది కాదమ్మా! డబ్బంతా ఒకరి చేతిలో వుంటే ఖర్చు అదుపులో వుంటుంది మొత్తం ఒకచోట చేర్చి ఖర్చుపెడతాను

ఏం! ఆజీతమే నాకు ఇస్తే నేనే ఖర్చు పెడతానుగా ఇన్నాళ్ళు ఎవరు చూశారు ఇంటి సంగతి ఈ మాటలన్ని గొంతులో నే ఆగిపోయాయి పోనీలే వాడో ఇంటివాడయ్యాడు బాధ్యత నెత్తిన వేసుకుంటానంటే కాదనటం ఎందుకు అని డబ్బు మొత్తం ఇచ్చేసింది దానితో ఆమెకి కొత్త సమస్య మొదలైంది. ఏమాత్రం చిల్లర కావాలన్న వాళ్ళనే అడగవలసి వస్తోంది కొంచెం కష్టంగా అన్పించినా ఏమీ అనకుండా ఊరుకున్నది కాలండరులో మరో ఆరు కాగితాలు చిరిగిపోయాయి

అమ్మా! ఈనెలనుండి ట్యూషను చేరే వాళ్ళని చేరమని చెప్పారే మా స్కూల్లో ఈ సంవత్సరం పబ్లిక్ పరీక్షకదా! ట్యూషన్ చదివితే బాగా వస్తాయి మార్కులు" చిన్నకొడుకు అడిగాడు అహల్యని

'అలాగే రా!'

అయితే నాపేరివ్వనా


ఊఁ! అన్నయ్యొచ్చాక వాడితో కూడ చెప్పు' ఉత్సాహంగా వీధిలోకి పరుగెత్తాడు పవన్ తన పనిలో మునిగిపోయింది అహల్య నెల తిరిగింది పవన్ ట్యూషన్ ఫీజు అడిగేసరికి తగాదా వచ్చింది

అసలు ట్యూషన్ ఎవరినడిగి పెట్టించావు తిండికే కష్టంగా వున్న యీ రోజుల్లో చదువులు, ట్యూషన్లు కూడానా! నెలకి పాతిక రూపాయలు కావాలా! ఇలా అయితే నావల్లకాదు మీ ఇష్టం ట్యూషన్ లేదు ఏం లేదు వళ్ళువంచి ఇంట్లోనే చదవమనువాడిని" గంతులేశాడు రాజు ఒక్క నిముషం మాట రాలేదు అహల్యకి వాడేమీ కోరరాని కోరిక కోరలేదే కష్టపడి చదువుకుంటున్నాడు అంతేకాని జల్సాలకి డబ్బులు అడగలేదే వాడికోరిక న్యాయమైనదే కదా! ఎప్పటివో డబ్బులుపెట్టి అడుగున వుంటే ఏదైనా అవసరానికి వస్తాయని దాచిపెట్టింది అది ఇచ్చి పవన్ని పంపేసింది

ఆరోజు ఫస్టుతారీకు తనకి సంబంధించిన బట్టలు, పిల్లల గుడ్డలు, చిన్న సూట్‌కేసులో సర్దింది పిల్లలని తీసుకుని బయలుదేరింది

"ఎక్కడికమ్మా బయలుదేరావు" వుండబట్టలేక అడిగాడు రాజు

"చూడు నాయనా! కన్నబిడ్డలకి తిండి పెట్టటం




## జూలో చింపాంజీల విరహ బాధ!

బ్రిటనులోని జంతు ప్రదర్శనశాలలోని మగ చింపాంజీలు, విడిగా ఆడ చింపాంజీలు విరహ తాపం భరించలేక చీత్కారాలు, కిచ కిచత్కారాలు చేస్తున్నాయట ఏ మగ చింపాంజీకి ఏ ఆడ చింపాంజీని కలిపితే మాంఛి రకం చింపాంజి పుడుతుందో తెలుపమని ఆ జూ అధికారులు కంప్యూటర్‌ని కోరారట. దాని నిర్ణయ ప్రకారం అక్కడి మగ, ఆడ చింపాంజీలను కలుపుతారట భళీ! ఇదక్కడితో ఆపితే సరి!

## శ్రీరాముడు తమిళుడు!

అలనాటి శ్రీరాముడు ఉత్తర భారత దేశపు ఆర్యుడు కాదనీ, నూరు పైసల తమిళుడనీ, వాల్మీకి రామాయణం రాసిన కన్నా ముందు ఈ రామాయణం తమిళ గ్రంథాల్లో వున్నదనీ, కంబ




రామాయణంలో తమిళ మహా కవి కంబన్ ఈ విషయం సూచించారనీ తమిళనాడు మంత్రి స్వామినాథన్ బల్ల గుద్ది అన్నారట రాముడు వగైరాలందరూ తమిళులనీ, తమిళమే మాట్లాడే వారనీ, వారు సంస్కృతం మాట్లాడినట్టూ, ఆర్యులైనట్టున్నామని అంతా(?) తప్పు దోవ పట్టించారనీ ఆయనన్నారట తన మాటలు నిరూలని నిరూపించుకోడానికాయన నూటొక్క నిదర్శనాలు చూపారట

## ఒంగోలులో యువతి ఆత్మహత్య!

ఒంగోలులో రంగరాయుడు టాంకబండ్ మీద సుబ్బమ్మ అనే వో 25 ఏళ్ళ యువతి శవాన్ని పోలీసులు కనుగొన్నారట బహుశా అది ఆత్మహత్య యేమోనని నిర్ణయించారట

## వేశంలో పబ్లిషర్లు!

మన దేశంలో మొత్తం పది వేల రెండు వందల పబ్లిషర్లున్నారని నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లయిడ్ అండ్ ఇకనమిక్ రిసర్చి సర్వే సంస్థ తేల్చిందట ఇందులో 200 సంస్థలు చాలా పెద్దవనీ, 2000 వో మాదిరివనీ, మిగతా 8000 బుల్లి బుల్లివనీ ఆ సంస్థ ప్రకటించిందట

## దొంగల రోజు!


ఫ్రాన్స్‌లో సంవత్సరానికొక రోజు దొంగల రోజుగా పరిగణించేవారట అనాడు దొంగలు తమ యిష్టానుసారం, శక్త్యానుసారం ఏ దొంగతనం చేసినా ఫరవాలేదట.

## హేళనలు భరించలేక ఆత్మహత్య!

విజయవాడకు చెందిన ఎనికేపాడులో అక్కినేని నారాయణరావు భార్య శ్రీమతి బుజ్జి ఇంట్లోని అగ్ని ప్రమాదంలో మరణించిందట ఆవిడనా మంటల నుంచి కాపాడబోయిన ఆమె భర్తకు, సుబ్బారావు అనే ఆయనకూ కూడా వొళ్ళు కాలి ఆసుపత్రిలో చేరారట పోలీసుల విచారణలో ఆవిడకు సంతానం కలగకపోవడాన్ని ఇరుగు పొరుగులు హేళన చేయటం భరించలేక ఆవిడ తన మీద కిరసనాయిలు పోసుకుని నిప్పంటించుకున్నదని తేలిందట ఆ సంఘటనలో వారిల్లు కూడా కొంత కాలిందట

## దీర్ఘాయుర్దాయానికి చిట్కా!

ఏడుపు శరీరానికి చాలా మంచిదే గాక, అవసరం కూడా అని సైకాలజిస్టులు ఘోష పెడుతున్నారట ఏడుపు వల్ల శరీరంలోని నరాలు రిలాక్స్ అయి,




తత్ఫలితంగా జీవితకాలం పెరుగుతుందని వారన్నారట కనుకనే మగవారికన్నా ఆడవారెక్కువ కాలం బ్రతుకుతారని కూడా వారుద్ఘాటించారుట- ఓ మెన్ ప్లీజ్ బి క్రయ్యింగ్ □

---

కష్టంగా వున్న యీ రోజుల్లో, తల్లిని, తోబుట్టువులని పోషించటమంటే మాటలు కాదు ఇంక చదువులు ట్యూషన్లు నీవల్ల అయే పనికాదు అందుకని నేనే ఆపని చెయ్యాలని అనుకుంటున్నాను నీకు తప్పినా, కన్నతల్లిని నాకు తప్పదు అందుకే నాదారి నేను చూసుకుంటున్నాను ఇందులో మీకెవరికీ ప్రవేశంలేదు నీ సంసారమైనా పొదుపుగా చేసుకో పిల్లలని తీసుకుని గడపదాటింది ఏధైర్యంతో తల్లి అలా బయటికి వెళ్లిందో రాజుకి అర్థంకాలేదు ఆధైర్యమేమిటో మర్నాడు కాని తెలియలేదు ఆసెంటర్లోని చిన్నగదినే రెండుగా విభజించి శ్రీనివాసా హాట్ హోమ్ అనే పేరుతో బజ్జీల షాపు వెలిసేదాకా!

తెల్లవారింది తనదైనందిన కార్యక్రమంలో నిమగ్నమైంది అహల్య దూకుడుగా తన యింటిమీదకి దండయాత్రకి వచ్చిన మామగారిని అల్లంత దూరాన్నే చూసింది అహల్య అయినప్పటికీ ఏమాత్రం చలించలేదు

రండి! ఏమిటిలా హఠాత్తుగా వచ్చారు' నిబ్బరంగా ప్రశ్నించింది

'నేను కూర్చోవటానికి రాలేదు అయినా నువ్వు చేసిన పనేం బాగాలేదు మన ఇంటా వంటా లేదు ఇలాటి పరువు తక్కువ పనులు అవ్వ నీకేమైనా మతిపోయిందా! రాజుగాడు చెపితే ఏమో అనుకున్నాను ఇదానువ్వు చేసిన నిర్వాకం" దులిపేశాడు సీతారామయ్య

మావయ్యగారూ! ఎక్కువ మాట్లాడకండి ఇన్నాళ్ళు మీరేం చేసినా, చెప్పినా నేను అడ్డుచెప్పలేదు పరువు తక్కువ పనులు అంటున్నారు ఇల్లంతా అప్పులకి అంకితంచేసి ఆస్తి అంతా హరించి నడిబజార్లో నిలబడినప్పుడు మీ పరువేమైంది ఇన్నాళ్ళు మా మంచి చెడ్డలు మీకే తెలుసని నేనేమీ మాట్లాడలేదు కాని పిల్లల కన్యాయం జరుగుతుంటే వాళ్ల భవిష్యత్తు దెబ్బతింటుంటే తల్లిగా వూరుకోలేకపోయాను ఇన్ని రోజులూ నేను శాపగ్రస్తని కాని ఈ రోజు నేను శాపం తీరిన అహల్యని ఆనాడు బండరాయిని కాబట్టి మీకు ఎదురు చెప్పలేదు మౌనమే శరణ్యంగా మీకు తలవంచాను ఈనాడు దేవుడు నాకు శాప విమోచన కలిగించి జ్ఞానం ప్రసాదించాడు నాకర్తవ్యమేమిటో బోధించి కళ్ళు తెరిపించాడు ఇక మీరు నన్ను ఆపలేరు అయినా నేనేమీ కాని పని చెయ్యటం లేదు గౌరవంగా నాకాళ్ళమీద నిలబడి నా పిల్లల్ని పోషించుకుంటాను ఇందులో ఎవరూ సిగ్గుపడవలసింది లేదు వాడంటారా? పెద్దవాడైనాడు వాడికి తండ్రి యిచ్చిన వుద్యోగం వున్నది కాని మిగతా యిద్దరికీ నేను మాత్రమే మిగిలాను నాకర్తవ్యం నేను నెరవేరుస్తాను శాప విముక్తి పొంది మరో జన్మ ఎత్తిన నన్ను ప్రశ్నించే అధికారం ఎవరికీ లేదు

ఇక చెప్పవలసినదేమీ లేదన్నట్టు గిరుక్కున తిరిగి లోపలికి వెళ్లిపోయింది అహల్య □